రెపరెపలాడిన ముప్పన్నెల జెండా

- జెండాను ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు
- జాతీయ నాయకుల వేషధారణతో అలరించిన విద్యార్థులు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

- జోగుళాంబ గద్వాలక లెక్టర్ బీఎం సంతోష్



గద్వాలలో జెండాకు వందనం చేస్తున్న గద్వాల కలెక్టర్ సంతోష్, అధికారులు

గద్వాల, జనవరి 26: ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని కలెక్టర్ సంతోష్ అన్నారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మొదటగా ఐడీవోసీ కార్యాలయ ఆవరణలో కలెక్టర్ అధికారులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ మైదానానికి చేరుకొని అక్కడ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జెడ్పీచైర్పర్సన్ సరిత, ఎమ్మెల్యేలు కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడు, ఎస్పీ రితిరాజ్, అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు, అపూర్వచౌహాన్‌తో కలిసి జెండాను ఎగురవేశారు. అనంతరం జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రగతి గురించి కలెక్టర్ వివరించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా ప్రత్రాలు అందజేశారు. బాలభవన్, ఉండవెల్లి కేజీబీవీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ రవి, ఆర్డీవో చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిని అగ్రగామిగా నిలుపుదాం

- వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

స్టాళ్లను పరిశీలిస్తున్న వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, జనవరి 26 : అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేసి వనపర్తి జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలక్టరేట్, పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఎస్పీ రక్షితా మూర్తి, లోకల్ బాడీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ తిరుపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య స మరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. తెలంగాణ ఉద్యమంలోని కుటుంబ సభ్యులు సీతమ్మ, సురేశ్, నాగరాజును ఘనంగా సత్కరించారు. ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రదర్శనను తిలకించారు.

ఎస్పీ కార్యాలయంలో..

వనపర్తి టౌన్, జనవరి 26: జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ రక్షితామూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామదాసు తేజావత్, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసూదన్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, జనవరి 26 : రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయం, గృహవినియోగదారులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులకు సూచించారు. శు క్రవారం ఎస్ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్ని మాట్లాడారు. విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణాలకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పట్టణం, గ్రామాల్లో అవసరం ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ నరేంద్రకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER
★Profit! Profit! Profit! కల్వకుర్తిలో రూ. 15 లక్షలు పెట్టుబడి పెట్టండి, 605 గజాల ప్లాట్ మీ సొంతం చేసుకోండి & 15 లక్షలు క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588.
NT-319806

PLOT FOR SALE
★కల్వకుర్తి మున్సిపల్ లిమిట్స్‌లో 605 గజాల ప్లాట్ కేవలం రూ. 10 లక్షలు మాత్రమే మరియు ప్రతినెలా Rs. 10,000/- క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588.
NT-319807

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాంచు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

HOUSE FOR SALE
★అప్పన్నపల్లి ఫోర్డ్ షోరూం వెనకాల మెయిన్ రోడ్డుకు దగ్గర్లో 30 ఫీట్ రోడ్డు గల ఈస్ట్ 100 గజాలు మరియు వెస్ట్ ఫేస్ 165 గజాలు, 180 గజాలు కొత్త ఇండ్లు అమ్మకానికి కలవు. సంప్ర: 99492 07569, 95428 99989.
NT-MBNR

To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794

వనపర్తి : బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

గద్వాలలో జెండాను ఎగురవేస్తున్న ఎస్పీ రితిరాజ్

గద్వాల/అర్బన్/రూరల్, జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేకువజామునే విద్యార్థుల ప్రభాతభేరితో ప్రారంభమైన వేడుకలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయజెండాను ఎగురవేసి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విద్యార్థులు దేశ నాయకుల వేషధారణతో ఆకట్టుకున్నారు. అలాగే దేశభక్తి పాటలకు చిన్నారులు చేసిన నృ త్యాలు ఎంతో అలరించాయి. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి జాతీయ జెండా ఎగుర వేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్పర్సన్ జెండాను ఎగురవేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రితి రాజ్ జాతీయ జెండాను అవిష్కరించారు. అలాగే మల్దకల్, గట్టు, ధరూర్, కేటీదొడ్డి మండలాల్లో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్, వైస్ చైర్మన్ బాబర్, జెడ్పీవైస్ చైర్పర్సన్ సరోజమ్మ, పీఏసీసీఎస్ చైర్మన్ సుభాన్, సర్పంచ్ బండ్లజ్యోతి, కౌన్సిలర్లు నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, మహేశ్, నాయకులు కృష్ణారెడ్డి, విక్రమసింహారెడ్డి, జంబు రామన్‌గౌడ్, సత్యారెడ్డి, చెన్నయ్య, నర్సింహులు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

జెండానుఅవి ష్కరించినఎ మ్మెల్యే

ఉండవెల్లి, జనవరి 26 : మండలంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయజెండాను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ గజేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దేవన్న, ఎంపీటీసీలు రాజశేఖర్, సుంకన్న. ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రవిప్రకాశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గద్వాల పట్టణంలో..

గద్వాలటౌన్, జనవరి 26 : పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నర్సింహ, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ శశికళ, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో ఇందిర , ఎంఏ ఎల్‌డీ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కలందర్‌పాషా, మహిళా డిగ్రీ కళాశాలలో సంపత్‌కుమార్, జిల్లా దవాఖాన వద్ద సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు.

అంబేద్కర్‌స్ఫూర్తితోనే తెలంగాణ ఏర్పాటు

వనపర్తి, జనవరి 26: అంబేద్కర్ పొందుపర్చిన రాజ్యాంగంలోని అంశాల మేరకే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టుయాదవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితోనే నాడు తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ ప్రారంభించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. పదేండ్ల పాలనలో కేసీఆర్ ఏనాడు ప్రజలకు లోటు లేకుండా పరిపాలన చేశారన్నారు. 27వ వార్డులో ఉన్న మైనార్టీ గురుకుల బాలుర కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు నగదు బహుమతి అందజేశారు.

వనపర్తి పట్టణంలో..

వనపర్తి టౌన్, జనవరి 26: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో హెచ్ఎంలు, కళాశాలల్లో ప్రిన్సిపాల్స్, కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురనవేశారు.

అయిజమ ండలంలో..

అయిజ, జనవరి 26 : అయిజ మున్సిపాలిటీతోపాటు మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవన్న, వైస్ చైర్మన్ నర్సింహులు, ఎంపీపీ నాగేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, తాసీల్దార్ సాహిదా, ఎంపీడీవో సాయిప్రకాశ్, కమిషనర్ నిత్యానంద్, ఎస్సై నరేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అయిజ రూరల్, జనవరి 26 : గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు.

శాంతినగర్‌లో..

వడ్డేపల్లి, జనవరి 26 : మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్‌లో శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రజితమ్మ, తాసీల్దార్ జ్యోతి, సీఐ శివశంకర్, ఎస్సై నరేశ్, ఎంపీడీవో రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పదోపటాలంలో..

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 26 : ఎర్రవల్లిలోని పదోపటాలంలో కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ అధికారులు, సిబ్బందిని సన్మానించారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్లు సాంబశివరావు, నాగభూషణం, సాయుధ చైతన్య హైస్కూల్ హెచ్ఎం షాషావలీ, సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్ఐలు రాజు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, జనవరి 26 : మండలంలోని తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ వెంకట్రావ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై బాలరాజు, మహిళా సమాఖ్య భవనంలో ఏపీఎం మార్తమ్మ, మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ పద్మలత, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ దేవనందం, దామోదర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రాజోళి మండలంలో..

రాజోళి, జనవరి 26 : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను నిర్వహించారు.

మానవపాడు మండలంలో..

మానవపాడు, జనవరి 26 : మండలంలోని పోలీస్‌స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల పరిషత్, తాసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు, తాసీల్దార్ జుబేర్ మైనుద్దీన్ సర్పంచ్ హైమావతి పాల్గొన్నారు.

ఇటిక్యాల మండలంలో..

ఇటిక్యాల, జనవరి 26 : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు, జనవరి 26: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, బ్యాంకులు, దవఖానా, పోలీస్‌స్టేషన్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో న్యాయమూర్తి శిరీష , తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ రాజు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ గాయత్రీయాదవ్ జాతీయ జెండాను ఎగురవేశారు.

శ్రీరంగాపురం మండలంలో..

శ్రీరంగాపురం, జనవరి 26: మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ మురళీగౌడ్, ఎంపీపీ గాయత్రి,ఎంపీడీవో ప్రసన్న కుమారి, సర్పంచులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, జనవరి 26: పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ, ఎంపీపీ మాలతి, జెడ్పీటీసీ సరోజ, తాసీల్దార్ షేక్‌చాంద్‌పాషా, ఎంపీడీవో జ్యోతి,ఎస్సై జగన్‌మోహన్ పాల్గొన్నారు.

గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో..

గోపాల్‌పేట, జనవరి 26 : గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో గణతంత్ర వేడులకు ఘనంగా జరుపుకొన్నారు.

భిల్లాఘణపురంలో..

భిల్లాఘణపురం, జనవరి 26 : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల, కార్యాలయాల్లో అధికారులు, ఉపాధ్యాయులు , గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు జాతీయ పతాకాలను ఎగరవేశారు.

వనపర్తిలో విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పెద్దమందడిలో..

పెద్దమందడి, జనవరి 26 : తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ కిషన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై హరిప్రసాద్, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ విష్ణువర్దన్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు.

చిన్నంబావిలో..

చిన్నంబావి, జనవరి 26: మండలంలో ఎంపీడీవో రవి నారాయణ, జెడ్పీటీసీ వెంకట్రామమ్మ, తాసీల్దార్ ఎండీ ఇక్బాల్, ఎస్సై కృష్ణా ఓబుల్‌రెడ్డి తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు.

మదనాపురంలో..

మదనాపురం, జనవరి 26 : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

వీపనగండ్లలో..

వీపనగండ్ల, జనవరి 26: మండలంలో ప్రభుత్వ కార్యాలయాల జాతీయ జెండాను ఎగురవేశారు. సర్పంచులను సన్మానించారు.

పాన్‌గల్‌లో..

పాన్‌గల్, జనవరి 26: తాసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ తాసీల్దార్ అశోక్, ఎంపీడీవో కార్యాలయంలో రఘురాం, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వేణు జాతీయ జెండా ఎగురవేశారు.

కొత్తకోటలో..

కొత్తకోట, జనవరి 26: పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ,ప్రైవేటు విద్యా సంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గుంత మౌనిక, తాసీల్దార్ బాల్‌రెడ్డి, ఎస్సై మంజునాథ్‌రెడ్డి, చైర్పర్సన్ సుకేశిని జాతీయ జెండాను ఎగురవేశారు.

కొత్తకోటలో జెండాకు వందనం చేస్తున్న నాయకులు

ఆత్మకూరులోదే శభక్తులవేష ధారణతో విద్యార్థినుల ప్రభాతభేరి

సాయుధ చైతన్య పాఠశాల విద్యార్థులతో కమాండెంట్‌సా ంబయ్య

అయిజ : జెండాకు వందనం చేస్తున్నఅధి కారులు,ప్రజాప్రతినిధులు

కార్మిక ఐక్యవేదిక మహార్యాలీ

వనపర్తి టౌన్, జనవరి 26 : కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో మహార్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, కిసాన్‌మోర్చ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించామన్నారు. ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు ఎండీ జబ్బార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజన్న, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోషే, రాబర్ట్, రమేశ్, రాము, నిక్సన్, అనిల్, చైతన్య, భగత్, ఆది, మొగిలి, రాములు తదితరులు ఉన్నారు.

నల్లచట్టాలను వెంటనే రద్దు చేయాలి

అమరచింత, జనవరి 26 : దేశానికి అన్నం పెట్టే రైతులకు, కార్మికవర్గానికి ఇబ్బందులు కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను (నల్లచట్టాలను) కేంద్రప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని వామపక్ష, రైతు సంఘాల నాయకులు ఎస్. అజయ్, గోపి, రాజన్న,సామేల్, విజయరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ ప్ర జావ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్ష నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతు, కార్మిక సంఘాల నాయకులు రమేశ్ ప్రసాద్, రాజు, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల సేవలు ఎనలేనివి

మదనాపురం, జనవరి 26 : గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల సేవలు మరువలేనివని ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావ ణ్‌కుమార్‌రెడ్డి, మాజీ చైర్మన్ వెంకట్‌నారాయణ, మాజీ ఎంపీటీసీ నాగన్న యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదగిరి ఉన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లావెంకట్రామిరెడ్డి
- కోయిలదిన్నెలో గాంధీ విగ్రహావిష్కరణ

వడ్డేపల్లి, జనవరి 26 : మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. మండలంలోని కోయిలదిన్నెలో శుక్రవారం సర్పంచ్ శ్రీవేణి రూ.2లక్షలతో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకతీతంగా పాటుపడాలన్నారు. రోడ్లు, డ్రైనేజీల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అంతకుముందు గ్రామంలోని ఆలయాల్లో పూజలు, తిక్కయ్యదర్గాలో ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు పుల్లారెడ్డి, వెంకట్రామిరెడ్డి, కృష్ణారెడ్డి, రామిరెడ్డి, లోకారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, గంగిరెడ్డి, సర్వేశ్వర్‌రెడ్డి, నరేశ్, మహిపాల్‌రెడ్డి, మాణిక్యారెడ్డి పాల్గొన్నారు.

కోయిలదిన్నెలో గాంధీవిగ్రహాన్నిఆ విష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లావెం కట్రామిరెడ్డి

యూత్ ఫెస్టివల్‌కు ఎంపికైన విద్యార్థికి అభినందనలు

గణేశ్‌ను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

వనపర్తి టౌన్, జనవరి 26 : 27వ జాతీయ స్థాయి యూత్ ఫెస్టివల్‌కు ఎంపికైన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విద్యార్థి గణేశ్‌ను శుక్రవారం ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న గణేశ్ జనవరి 10 నుంచి 16వ తేదీ వరకు మహారాష్ట్రలోని నాసిక్, గత సంవత్సరం నవంబర్ 30 నుంచి డిసెంబర్ 6 వరకు మహారాష్ట్రలోని జలగావ్‌లో జరిగిన జాతీయ సమైక్యత క్యాంప్‌లో పాల్గొన్నారని తెలిపారు. రెండుసార్లు జాతీయ స్థాయి యూత్ ఫెస్టివల్‌కు విద్యార్థి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకుడు దాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నడిగడ్డకు మంత్రి రాక

అలంపూర్, జనవరి 26 : వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర రాజనరసింహ శనివారం నడిగడ్డలో పర్యటించనున్నట్లు డీపీఆర్‌వో చెన్నమ్మ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకుంటారు. 11గంటలకు అలంపూర్ చౌరస్తా చేరుకుని 100 పడకల దవఖానను పరిశీలిస్తారు. 12గంటలకు ఇటిక్యాల, ఉండవెల్లి మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3గంటలకు 300 పడకల దవాఖాన పనుల పరిశీలన, సాయంత్రం 4గంటలకు అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారని ఆమె తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అయిజ, జనవరి 26 : పట్టణంలోని ఐపీడీఎస్ 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు కాలనీలకు శనివారం ఉదయం 8గంటల నుంచి 11వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ గోవిందు, ఏఈ నరేందర్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. భరత్‌నగర్, కొత్త బస్టాండ్, టీచర్స్‌కాలనీ, నరసింహకాలనీ, సంతబజార్, తెలంగాణ చౌరస్తా తదితర కాలనీలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

కేసీఆర్ ప్రభుత్వ పథకాలను కొనసాగించాలి

రాజోళి, జనవరి 26 : చేనేత వృతిపైనే ఆధారపడి 3,500 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, కేసీఆర్ ప్రభుత్వం కార్మికులకు అమలు చేసిన పథకాలను కొనసాగించి ఆదుకోవాలని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు నిసాక్, చేనేత శ్రామిక సేవా సమితి అధ్యక్షుడు వీరేశ్ కోరారు. ఈ విషయమై చేనేత కార్మికులతో శుక్రవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో అమలు చేసిన పథకాలను కొనసాగించి తమ బతుకులు ఆగం క